# తిక్క

రచన:
''పూర్వాభార్థ''

గోపాలానికి పెళ్ళి అయింది. పెళ్ళిళ్ళు అందరికీ అవుతుం టాయి. ఇది ప్రత్యేకంగా చెపుతున్నారేమిటి అన కండి. గోపాలానికి పెళ్ళి అవటానికి అతని తాలూకా వాళ్ళంతా చాలా కష్టపడ్డారు. కథానాయకుడు గోపాలానికి కళ్ళు, కాళ్ళు మొదలైనవన్నీ భద్రంగానే వున్నాయి. ఎర్రగా మెరిసిపోతూ వుంటాడు. ఆరడుగుల పొడుగున సినిమా హీరోలా ఎప్పుడూ మనకనంగరిదుస్తుల. నల్లటి గిరజాలు. పొడవాటి చెంపలు. ఎంత నువ్వినా మొహం మీద వదిలే పీచులాంటి జుట్టువున్న అతన్ని ఏ అమ్మాయి అయినా ఎంతకని ప్రేమించకుండా వుండగలదు పాప అనాథ అంటావా అంటే పెద్ద పేరుమోసిన కైవారం గల నాన్నగారూ, ఆయనకు పోటీవచ్చే అమ్మగారూ ఉండి పైగా కూతురి పొద్దస్తమానూ వాళ్ళే పోయేవాళ్ళకి దర్శన మిస్తూనే ఉన్నారు. ఇలా అన్నీ వుండి కూడా గోపాలానికి పెళ్ళి కాలేదంటే ఆశ్చర్యంగా లేదూ! ఈ కథ రాంతిది ఇంకా కొంచెం ముందు రాస్తే పెళ్ళి కాని పిల్లల్ని కను న్న తల్లి తండ్రులందరూ గోపాలం ఇంటి చుట్టూ తిరిగి ఈపాటికి కొత్త రోడ్లు కొనుక్కునేవారేమో! కాని సమయం మించిపోయింది

గోపాలానికి పెళ్ళి కాకపోవటానికి కారణం కావల సిన వాళ్ళు 'తిక్క' అంటారు. కాకపోయినవాళ్ళు, కాదను కొన్నవాళ్ళు కొంచెం 'పిచ్చి' ఉందంటారు అయితే ఎవరు గానీ గోపాలం మనసు తెలుసుకోలేకపోయారు. గోపా లానికి ఎప్పుడు కోపం వస్తుందో ఎందుకు కోపం వస్తుందో ఎంతసేపు వుంటుందో ఎవరికీ తెలియదు.

చిన్నప్పటినుంచీ ఇంటికంతా రారాజుగా ఉంటున్న గోపాలం ఇంకెలాగ వుంటాడు ఏమనుకొన్నా తనూ మీద జరగాలాయె! పోనీ గోపాలం, జీవితంలో ఏదో సాధించదలచి విరాళితో ఇలా అయ్యాడా అనుకోవటానికి గోపాలానికి అలాంటి పేమీ లేదాయె! పెద్దల్లో కొందరు 'ఎందుకు చికాకుపడుతున్నావు' అని అడిగితే 'ఇంకేం చేయాలో తెలీక' అని తాపీగా సమాధానం చెప్పేవాడు. ఏదయినా తను అనుకున్నట్లు గాకుండా ఇంకెలా ఏమి జరిగినా తిక్క కోపం వస్తుంది.

అది మొదటిసారి గోపాలం పెళ్ళి చూపులకి వెళ్ళి నప్పుడు. గోపాలం దాదాపు ఓ గంట తీసుకున్నాడు మేకప్‌కి. అయినా కూడా అతనికి తృప్తి కలగలేదు. కోపం వచ్చి జుట్టంతా చెరిపేసుకొని నానా హైరానా పడిపోయాడు 'వెధవ జుట్టు వెధవ వెధవ ..' అనుకొని ఇంకేముంది తిరిగి ఆగిపోయాడు. ఉన్నట్టుండి ఈ తమన్నా ప్రవర్తనకు అసహ్యం వచ్చింది. 'ఇంకా తెమలలేదురా' అంటూ వచ్చిన నాన్నను 'ఈ రోజు నేను రానండి' అని కసిరే శాడు. "అదేమిట్రా యిప్పుడిలాగంటే ఎలా కుదురుతుంది. వాళ్ళంతా ఏర్పాట్లు చేసుకున్నారాయె."

"దానికి నేనేం చేయను. నేను రాను అంతే"

"ఎందుకు రావో అయినా చెప్పి తగలడు"

గోపాలం ఏమీ మాట్లాడలేదు. ఎంతయినా 'మేకప్పు సరిగా రాలేదని ఎలా చెప్పగలడు. 'కష్టంగా ఉంది' అన్నాడు.

ఇంకక్కడ వుంటే మనసు ఎలా మారిపోతుందో అని ఆయన పొద్దుయయినంత త్వరగా జారుకొన్నారు.

---

కేవల గాలి, నీరు, ఆహారము కూడా అవస రము లేదేమో. వారు ఎన్ని లోకాలైనా జయించగలరు. కానీ ఆ విత్తనాలను నాటిన వాడు లతల నైతే చేరుస్తాడేమోగానీ, అన్ని లతల విషయములోను శ్రద్ధ తీసకోడు. ఏదో ఒక జత లత మీద. ఇదే నేటి ప్రపంచపు లతాజతల కథ.

—కె. సత్య.

గోపాలం నిరాశగా, నిస్పృహగా బయటకొచ్చాడు. దారి పొడుగూగా ఉసఉస లాడుతూనే ఉన్నాడు. పెళ్ళివారి ఇల్లు దగ్గరలో ఉంది. పెళ్లికొస్తుంటే "కాళ్ల కడుక్కోవెందుకు కళ్ల వత్రా" అనేక "రామయ్యా పెళ్ళివ్వరా అన్న ప్రతి కేక వినపడ్డాయి."

కొంతసేపటికి రాముడు వచ్చింది. ఓ పన్నెండేళ్ళ పిల్ల కూడ ముద్దుగా వుంది. గోపాలం లోపల ఉత్సాహ పడిపోతున్నాడు ప్రాప్తం సరిగ్గా రాలేదని. నాన్నగారు అమ్మగారు కాళ్లు కడుక్కొని లోపలికి వచ్చారు గోపాలం యథాలాపంగా పెళ్ళికూతురి కాళ్ళకు నమస్కరించుకున్నాడు. ఆ పని జరిగిన తర్వాత కూడా ఆ తర్వాత కాళ్ళకి దణ్ణం పెట్టాల్సి వస్తుందని గుర్తుకి రాలేదు. ఎంత చురుకుగా ఉండాలనుకున్నాడో అంత పరధ్యానం పని చేసేశాడు. ఆ పిల్ల నవ్వాపుకోలేక నక్కుమంది. గోపాలం ఒళ్లు మరచి పోయి చెంబు పట్టుకొచ్చాడు. ఆ దెబ్బకి యింట్లో వాళ్ల తొంగి చూశారు. కాని జారిందేమో అని ఊరుకున్నారు. ఇంకా నవ్వుతున్న ఆ పిల్లకేసి పళ్ల పటపట లాడిస్తూ, గుడ్లు ఉరిమి వెళ్ళిపోయేటట్లుగా చూసి, విసవిసా లోపలికి వెళ్ళిపోయారు. నడుస్తున్న వారల్లా వెనక్కి తిరుగుతారు. పన్నెండేళ్ల ఉండగా దానికి ఒంట్లో జబ్బు వచ్చిందట. పెరగాలి వస్తున్న ఆ అమ్మాయి చేతిలోని బొట్టు ఇచ్చి తేరు శతసహస్ర ఘంటానాదం చేయించింది. రెండుసార్లు కంగారుగా లేవబోయి లాభం లేక నెమ్మదిగా లేచే లోకం అందరూ మూగి లేవదీశారు. పన్నెండు గట్టి చేయించుకొన్నందుకు తనని పదిసార్లయినా తిట్టుకున్నాడు అప్రదామనుకున్న నియ్యంకుడు.

ఇంక గోపాలానికి అమ్మాయిని చూసే ఉద్దేశ్యం లేదు. ఎవరి మొహాన కొంచెం చిరునవ్వు కనిపించినా తన్ని చూసేనని ఒకటే చిరాకు పడిపోసాగాడు. ఎలాగో అమ్మాయిని చూడటం మయిందనిపించి కాఫీ టిఫిన్లు సేవించారు. టిఫిన్ని కసిదీరా నముల్తున్న గోపాలం నమ్ము నిరగ్ఘటానికి శతాధాప్రయత్నం చేసిందొక రాయి.

అయితే హడావుడిలో ఎవరూ పట్టించుకోలేదు. వచ్చే అప్పుడు మాత్రం జాగ్రత్తగా కొరుకుంటూ నములూ, వెనకా చూసుకుంటూ వచ్చారు. అమ్మాయిని ఇంకోసారి చూద్దామని కాదోసు. అది అమ్మంత్రాల చెవుల కొరుక్కున్నారు.

ఆ పిల్లను చేసుకోనుగాక చేసుకోనన్నాడు గోపాలం. ఎవరెన్ని విధాల చెప్పినా వినలేదు. పోపిరి వచ్చిన దాన్ని చేసుకొంటాడు అని పూరుకొన్నారు.

ఇంకో సంబంధంలో పెళ్ళిచూపులు అవీ అన్నీ సవ్యం గానే జరిగాయి. కాని గోపాలం నేను చేసుకోను అన్నాడు. ఎందుకంటే ఆ అమ్మాయి 'కోటిబొట్టు' పెట్టుకొంటుంది. పెళ్ళయిన తరువాత నీ యిష్టం వచ్చినట్లు పెట్టించుకో అంటే విన్నాడు కాదు. అలాగే యింకో సంబంధం. మావగారి మీసాలు నచ్చలేదు. ఇంకొకరింట్లో మర్యాదపాలు ఎక్కువ అయినందు వలన వ్యక్తిత్వం లేని మనుషులుగా భావించి ఒప్పుకోలేదు. కోటిబొట్టు పెట్టుకోని పిల్ల, మీసాలు లేని మావ, అతి మర్యాద చేయని ఇతరులూ ఇలాంటివే మరికొన్ని కుదిరిన సంబంధాలు లేవటం కష్టమే అయింది. కాని గోపాలం నాన్నగారి దబ్బు పెళ్ళిళ్ళ పేరయ్యంకి 'అందనం'లాగ పనిచేసి మొత్తానికి గోపాలం అనుకొన్న హంగులన్నీ వున్న పిల్ల వచ్చింది.

పెళ్ళి మాత్రం సరిగా జరిగిందా. ప్రతివాటికి పేచీనే. మంగళ స్నానానికి చలిలో ఎవడు లేస్తాడు పొమ్మన్నాడు. అంతసేపు పీటమీద కూచోనన్నాడు. చిన్న పిల్లవాడిని సముదాయించినట్లు సముదాయించి మంగళ సూత్రం కట్టే వరకూ తీసుకుని రావటం గగనమయింది. తీరా ముడివెయ్యమంటే మిడిగ్రుడ్లు వేశాడు గోపాలం.

ఏ ముడి వెయ్యాలన్న ప్రశ్న వచ్చింది. గోపాలానికి ముడివెయ్యటం రాదు. ఎంత నేర్చుకోవాలని ప్రయత్నించినా రాలేదు. స్కౌట్‌లో వున్నప్పుడు నేర్చుకొన్న 'నాట్స్' అన్నీ గుర్తు తెచ్చుకోవటానికి ప్రయత్నించాడు. ఏది వేయాలి; అందరూ తెల్లబోయి చూస్తున్నారు. క్షణం త్రిశంకు స్వర్గానికి ఆగిపోయి వుండగా, అది రెండుసార్లు ఆపేసి, మూడోసారి మొదలు పెట్టారు. పెళ్ళి కూతురు పిల్ల కెంపేడు పడిపోయింది. ఈ పరిస్థితిలో వాళ్ళమ్మ కార్యం జరిపించేసింది.

"ఇంటి పేరే తిక్కవారయ్యె! ఆ మాత్రం తిక్క ఉండకుండా పోతుందా ఏమిటి" అని సరిపెట్టేసారు మధ్య వర్తులు. ఆ ప్రకారం గోపాలం పెళ్ళి జరిగి పోయింది.

తన జీవితంలో జరిగిన విషయాలన్నీ ఆ కథలో ఉండటం ఏంటి!అని గోపాలానికి ఆశ్చర్యం కల్గింది. నా సంగతి తెలుసుకున్నవారే దీనిని రాసుండాలి. ఎవరా! అని ఆలోచనలో పడ్డాడు గోపాలం. బస్సు జోరుగా ప్రయాణం చేస్తోంది. ఇప్పుడిప్పుడే అందరికి బస్సు ప్రయాణం లోని సుఖా తెలుస్తోంది.

అసలా ఉక్కిరిబిక్కిరి అవుతున్న బస్సులో గోపాలం ధర్మపత్నితో కలిసి ఎక్కలేకపోయే వాడే. కానీ అదే చివరి బస్సు. లేకపోతే రాంపురంలోనే వుండి పోవాలి. పెంపేమో అయిపోవస్తోంది. తప్పని సరిగా ఎక్కాడు. ముందు వరుసలో ఓ నాలుగు సీట్లకని ఉద్దేశించినా దాంట్లో అప్పటికే అయిదుగురున్నారు. వాళ్ళని అటు జరిపి చివరగా ఇద్దరికి జాగా చేశాడు కండక్టరు. ఆ కండక్టరులో గోపాలానికి పాత ప్రబంధాలలోనే ఎక్కువమంది ఎలావుంటారో చెప్పటానికి బ్రహ్మకి విష్ణుమూర్తికి నియమించబడిన వరహా దారుడు గుర్తొచ్చాడు. కిటికీ పైవంతా మగవాళ్ళే ఉండటంవల్ల గోపాలం చివర తన భార్యని కూచోబెట్టి ఆవిడకీ ఇతరులకీ మధ్యన తను కూచున్నాననిపించాడు [illegible].

పొడుగుపిల్లకి దగ్గరగానే ఇంకోవైపు కిటికీ పొడుగన ఓ పరదా ఉంది. దాంట్లో మనుషుల ఏ ఒక్కటి జరగటానికి వీలు లేనంతగా ఇరుక్కుపోయారు బుర్రమీసాల అసామి జేబీలో పిట్టలో 4, 5 అంగుళాలు మాత్రమే ముడుచుకోగలిగారు. సిగరెట్టు పొగంతో ఉక్కిరిబిక్కిరి చేసేస్తున్నారు. ఒళ్ళు జమ్మలో దున్నపోతువై పుట్టలేని వాళ్ళని. అంతటి నరకంలోకూడా పుస్తకంలో చదివ గలి గిన గోపాలం మంచి పుస్తక ప్రియుడయి ఉండాలి.

కదాసి యధాలాపంగా కిటికీ పై అద్దాంమీద తగిలించిన సినిమాల్ల పటాల్ని చూసి కొయ్యబారి పోయాడు గోపాలం. మొఖం పాలిపోయింది. ఇదేం ఖర్మరా నాయనా అను కొన్నాడు. పెదవ సినిమాల్ల పటాలు (పాతకలు [illegible] యిది నా అభిప్రాయం కాదు గోపాలంది ) ఎక్కడ పడితే అక్కడ తగిలిస్తారు. ఈ సిగరెట్ల పొగంవల్ల నేను దేనికీ పెద్ద శక్తి మందిపోతున్నట్లు. అయినా ప్రయాణం నాలుగు గంటలు యీ నాలుగు గంటలు ఆ పటాలు చూస్తూ కూర్చోవలసిందే నా ఖర్మ ఖర్మ. ఏం చేయాలి కొంచెం పక్కకి జరగటానికి అతను ప్రయత్నించగానే నావని పని గట్టిన అయిదుగురు అయిదుగురల్లో గర్జించారు. ఆ సందులో గోపాలం సీటు అనబడే సామ్రాజ్యం మరికొంత సంపాదించారు ఇంక కదిలితే సీటే లేకుండా పోతుందని గోపాలం అలాగే మూర్చుండిపోయాడు. కానీ మనసు పరి పరివిధాలం పోతుంది. యిలాగేమాస్తూ ఉండలేనా అనుకొన్నాడు గోపాలం.

"కొంచెం పక్కకి జరుగుమా అన్నాడు పెళ్ళాన్ని" బాగుంది ఇప్పటికే ఈ జనవకమ్ము నన్ను చంపేస్తోంది. ఇంకా జరగమంటే నేనేం చేయను" పాపం దిద్దకివిందా కష్టంగావుంది కూర్చోటం అంటూ అర్థంటుగా సానుభూతి తెలిపాడు అరవ ముసలాయన. గోపాలం మనస్సు ఆక్రోశించింది. ఇలాంటి విషయంలో పెళ్ళామయినా, పర్దయినా ఎవరైనా ఒకటే నీకు ఏరయాలేరు. నీకు మనస్సే అంటూ మెదడు ఆలోచనలు విడతలు విడతలుగా పంపడం మొదలు పెట్టింది. కోసి తనయినాలేచి నించుదాం అని ప్రయత్నిం చాడు కాని రెండు వైపులావున్న ఒత్తిడికి వీలుకాలేదు. తను కావాలంటే ఆవిడనున్న అరవాయన లేక తప్పదు.

"ఏవండీ తాతగారు కొంచెం లేస్తారా."

"ఏందయ్యా! ఏ గోల యింవాకర్నించి యాస్తుంటా" విన్నారు కాదు, ఆ అరవతానికి ఎలా సవరించాలో అర్థం కాలేదు గోపాలానికి డ్రైవరుకూడా రెండుసార్లు వెనక్కి తిరిగి చూసాడు. గోపాలం బుర్ర గిర్రున తిరిగిపోయింది. తిక్క ప్రవేశించింది. జుట్టు బలంగా పీక్కున్నాడు సినిమా పటాలకేసిచూసినప్పుడల్లా కోపం పొంగి పొరలింది.

"ఏమిటండి ఎందుకు జుట్టుపీక్కుంటున్నారు"- "ఏ మోహం" "నవ్వారుకో పెదవ వాగుడు" అని గట్టిగా కసురుకొన్నాడు. ఆవిడ నవ్వాపుకోలేక సతమతమయింది.

(సశేషం)